# నిజంకంటే సాక్ష్యం ముఖ్యం

ఇది అంతర్జాతీయ
మహిళా సంవత్సరం

— కె. రామలక్ష్మి

కల్పకం పేపరు చదువుతూంటే వినడా మహా ముచ్చటగా వుంటుంది. చది పూర్తిగా పైకి చదవక, అలా అని తన తను చదువుకోక, ఎదుటివాళ్లలో కుతూహ రేకెత్తించి, వారికి ఉడుకుబోత్తనం హె పోయేలా చదువుతుంది. 'చూశారా చూశా ఈ అంతర్జాతీయ మహిళా సంవత్సరం కూడా యింతటి దారుణం అన్యాయం కదు అంది పైకి - తను చదివిన ఏదో న్యూసుపే కామెంటులాగ. 'అదిగో తప్పు, అక్క నాకు ఒళ్లు మండేది. ఆ చదివేది నలుగు వినేలా చదివితే కద మాకూ అర్థం అ వస్తుంది' అంటూ విసుక్కుంటూ పేప లాక్కుంది ఉష. 'ఏం అంతర్జాతీయ మహి సంవత్సరంలో ఆడాళ్లు ఆడవాళ్లు కా పురుషులు భర్తలు కారా?' తను చదువుతు పెర్రీమేసన్‌లోంచి తలెత్తకుండానే అడిగి శాంత. బజ్జీలకి వంకాయలు తరగడంలో : పోయిన నేను 'అసలు యింతకీ ఏం వా అది?' అన్నాను. కల్పకం గలగల నవ్వేసిం లాక్కుని ఉండ చుట్టిన పేపరు సా చేయడం మొదలుపెట్టింది ఉష. 'ఎన్ పేజీలో, ఎన్నో కాలంలో?' అం అడిగింది.

'నాకు తెలుసు. నేను పొద్దున్నే చూశా దాల్లో నాకేమంత వింత కనిపించలేదే!' అం శాంత. 'బహుశా నీ పెర్రీమేసన్ కోర్టు సీ ముగిసివుంటుంది. డెల్లా స్ట్రీట్ చేతిలో చెయ వేసి కోర్టు దాటి పోతున్నాడు కాబోలు కోపంగా అంది ఉష. ఉషకి ముక్కుమీ వుంటుంది కోపం. 'ఇంతకీ అసలే ఇ తెలుగు పేపర్లు చదివి చావలేం. ఇంకి నలిగితే అన్ని వార్తలూ ఒక్కలా వుంటాయి చెప్పు' అంది. 'అదీ అ అడుగు. శాంతా! నిజంగా ఇలాంటి సంఘ నలు జరుగుతాయంటావా!' అడిగింది కల్పకం 'అదిగో వార్తేమిటో చెప్పకుండా!' కోప్ప డింది కల్పకాన్ని ఉష. 'పెళ్లాన్ని డబ్బులు అడిగాట్ట మొగుడు. లేవంది ఒళ్లుమండి. చాప మీద నిశ్చింతగా నిద్రపోతున్న నాలుగు నెలల పసివాణ్ణి చాపతో సహా చుట్టచుట్టి ఓ బీరువా కిందికి తోసేసేట్ట. తరవాత పెళ్లాన్ని నాల్గు తన్ని పుస్తెలు తెంపుకొనిపోయాట్ట. ఇదీ వార్త. అమ్మా ఉషా. తెలిసిందా? ఇక కల్పకం ప్రశ్న - ఈ సంవత్సరంలో కూడా యిలా ప్రవర్తించే మగవాళ్లు వుంటారా? అటువంటి దారుణాలు భరించే ఆడవాళ్లుం టారా? అని. తెలిసిందా? నేను అనేదేమి టంటే - ఉంటారు అని' అంది శాంత అతి కామ్‌గా.

ఓ క్షణం నోట మాట రాలేదు ఉషకి. 'నిజంగానే అలా జరిగిందా?' అంది నెమ్మ దిగా. ఆ మాట నూతిలో గొంతులా వుంది. 'అదే చిట్టి తల్లీ! ఇది నమ్మడం కూడా సిగ్గుగా అనిపిస్తుంది అనే నేనలా అన్నాను' అంది కల్పకం.

శాంత పుస్తకం ముగిసినట్టుంది. మూసి పక్కన పడేసింది. 'మీరు పెళ్లిళ్లు చేసు కున్నారు. పిల్లల్ని కన్నారు. మీ అదృష్టం కొద్దీ, మీ బుద్ధులకి తగిన మొగుళ్లు దొరికారు. అంచేత మీ చుట్టూ సమాజంలో మీ జీవిత స్థాయికి భిన్నంగా ఏం జరిగినా వింతగా, విడ్డూరంగా అనిపిస్తుంది మీకు. పది రూపా యలు ఖర్చుపెట్టుకుంటే మొగుళ్లు కొట్టరు. మీ పిల్లకి ఒళ్లు వెచ్చగా వుంటే మీరే డాక్టరు దగ్గిరకి పరుగెట్టగలరు. మీకా స్వేచ్ఛ వుంది. మీ విద్యాగంధాన్ని, మీ లోకజ్ఞానాన్ని, మీ చేవని, మీ చొరవని మెచ్చే చేయూత వుంది మీకు. కాని మీరు కాదు యీ సమాజంలో మెజారిటీ తెలిసిందా?' చాలా తీక్షణంగా అడి గింది శాంత. 'ఇది మరీ బాగుంది. మేం సుఖంగా వున్నామని అంతా సుఖంగానే వున్నారనుకునేటంత పసివాళ్లం కాదు మేం శాంతా. జీవితం అందరికీ వడ్డించిన విస్తరి కాదని తెలుసు. మనిషిని సాటి మనిషి కాల్చుకుతినే సందర్భాలుంటాయనీ తెలుసు. కాని కన్నపిల్లనిలా దారుణంగా చాపచుట్టలో చుట్టి గిరాటు వేస్తాడంటే ఎలా నమ్మడం?' కల్పకం అంది. వేడి బజ్జీ కొరికి నాలిక చురుక్కుమంది కాబోలు ఉషకి. 'అదే అదే నేనూ అనేది!' అంది సౌంజ్ఞలతోసహా.

'ఏం కట్టుకున్న పెళ్లాన్ని తన్ని పుస్తెలు తెంపుకుపోతే మీకు ఆశ్చర్యంగా లేదా?'

శాంత జాగ్రత్తగా పళ్లెంలోంచి దోరగా వేగిన బజ్జీకోసం వెతుకుతూ అడిగింది.

ఉషా, కల్పకం, నేనూ ఒకరి ముఖాలు ఒకళ్లం చూసుకున్నాం.

దోరగా వేగిన బజ్జీ తినేసి మంచినీళ్లు తాగేసింది శాంత. 'ఇంకోటి తిను' అని అడిగినా శాంత ముట్టుకోదు. అంత తీవ్రంగా ఉపవాసంలా డయిట్ చేస్తుంది! కాని ఏం లాభం? నాకొచ్చినంత ఒళ్లూ వచ్చింది శాంతకీ!

'మీరుట్టి పిచ్చివాళ్లు. నేనో కథ చెప్పనా? తినేయడం అయిపోయింది కదూ.' హాయిగా కుర్చీలో సాగిలపడుతూ అడిగింది.

'చెప్పు. అయితే ఏడిపించి చంపకు.' అంటూ బజ్జీల పళ్లెం కాస్త దగ్గరగా జరుపు కొని ముగ్గురం కూర్చున్నాం.

'చాప చుట్టి పారేసినందుకే-ఆడదానికెంత అన్యాయం? అంటూ ఇదైపోయారే - నే చెప్పేది విన్నాక మీ ఉద్దేశ్యం చెప్పండి. అతను ఇంజనీరు. మంచి ఉద్యోగంలో ఉన్నాడు అమ్మాయి పేరెందుకులే. చదువు కుంది. డిగ్రీ కూడా వుంది. ఇద్దరూ పట్నంలో కాపురం వుంటూ హాయిగా వున్నారు. వాళ్లకి మూడేళ్ల కొడుకు. పిల్ల వాడు పుట్టడంతో తల్లికి కాస్త స్వార్థం పెరి గింది. డబ్బు విషయంలో భార్యాభర్తల

మధ్య కీచులాటలు ప్రారంభం అ ాయి. 'మీరిలా అందరికీ దోచిపెడ్తే మన సమ యానికి ఆదుకునేవారెవరూ వుండరు అని భార్య. 'ఏ మొహం. నా డబ్బు. నెవరికి పెడితే నీకెందుకు?' అని భర్త. ‹ చిన్ని తుంపరగా ప్రారంభమైన వారి సంస ‹ జీవి తంలో కల్లోలం ఉప్పెనగా మారింది. ిద్దరికీ మధ్య - క్రూచ్‌గా చెప్పాలంటే బ ' అఫ్ కంబెప్టు - (రెండు కుక్కల మధ్య ొమికె తగువులా) కుర్రవాడయ్యాడు. తల్లి ేమీద ఈగ వాలనివ్వదు. తండ్రికి వాడి వ ాాన్ని కదా యీ తగవులు అని కోపం.

ఆ రోజు అంతకిముందు ఏం ఃం ిందో తెలియదు. పాయంత్రం బాగా తా ఇల్లు చేరాడు భర్త. తిక్కరేగివున్న భార నానా చీవాట్లూ పెట్టింది. తాగినవాడి కివే‹ అర్థం అవుతాయన్న చిన్న పత్యం మరిచి‹ ుంది ఆ అమాయకురాలు! 'ఏమిటే కు ావు?' అంటూ యములాడిలా ముందుకి ష ాడు. తక్షణావేశాలు హద్దులు దాటిన ఆ త‹ ంలో ఆ ఇల్లాలు 'ఛీ! నీతో కాపురం చే కంటే చావడం మేలు' అంటూ తిట్టింది. ఆ తే....

పక్క మంచంమీద హాయిగా నిద్రపోతూన్న మూడేళ్ళ కొడుకుని లాగి నేలమీదకి విసిరాడు. "అయ్యో, అంటూ తల్లి అడ్డువెళ్ళింది. కుర్ర వాడి పీకమీద కాలేసి ఆ మూర్ఖుడు చచ్చేదాకా కాలు తియ్యలేదు. ఆ తల్లి శాయశక్తులా ప్రయత్నించింది కొడుకుని లాగాలని. కాని లాభంలేక పోయింది. ఏడ్చింది. శోష వచ్చి పడిపోయింది. 'అయిందేదో అయిపోయిం దని' మాఫీ చేయాలని చూశారు. కాని తల్లి గుండె నిజం దాచలేక ఎలుగెత్తి చాటింది. నా మొగుడే చంపాడు. నా మొగుడే చంపాడు' అంటూ 'కుర్రవాడి శవాన్ని తీసు కెళ్ళనివ్వలేదు....ఇప్పుడు కేసు నడుస్తూంది.' ఆగింది శాంత.

బజ్జీల ప్లేటు అలాగే వుంది. ఒక్కళ్ళూ దాన్లోంచి ఒక్కముక్క తీసినోట్లో పెట్టుకోలేదు.

'ఇప్పుడేమౌతుంది?' కల్పకం అడిగింది.

'క్షణికోద్రేకం ఉన్మాదంకింద లెక్కకట్టి మూడొంతులు వదిలేస్తారు' అంది శాంత.

'అన్యాయం. అదెలా?' అంది ఉష.

'అది అంతే. సాక్ష్యం నమ్మినట్టు నిజం నమ్మదు కోర్టు' అంది శాంత తాపీగా.


'ఇది మరీ దారుణం శాంతా! కళ్ళెదుట జరిగిన చూసినది తల్లి మాట నమ్మని కోర్టు చెప్పిన వాళ్ళ మాటలకు విలువనిస్తుందా? ఇదెక్కడి న్యాయం?' కోపంగా అంది ఉష.

'నా మీద విరుచుకుపడి ఏం లాభం? చట్టం అలా వుంది. భార్య సాక్షి కాదు. పార్టీ. అంచేత ఆమె కథనానికి విలువ అంతగా యివ్వదు కోర్టు.'

'అబ్బబ్బ. ఈ లా వెనకనుంచీ. ముందు నుంచీ తన్నే గాడిదలా వుంది!' విసుక్కుంది కల్పకం.

'బాగా చెప్పావు. ఎటు తంతుందో తెలియ దనే కాబోలు - దారుణాలు సహితం భరించి కోర్టుకెక్కడం ఎందుకని వూరుకుంటారు?'

'భార్య కూడా ఒక వ్యక్తి అని కోర్టు గుర్తిస్తే సంసారిక జీవితానికి సంబంధించిన సమస్యలు కొన్నైనా సవ్యంగా పరిష్కరింపబడే అవకాశం ఏర్పడుతుంది. ముందు మీ మహిళా మణుల సంగతి చూడండి. ఈ దండలూ, సన్మా నాలూ, డెలిగేషన్లూ తరవాత చూసుకుందురు గాని' అంటూ ఇంకో పెర్రీ మేసన్‌కోసం వెతకడం ప్రారంభించింది శాంత. ★




అనువైనవి,
పటుత్వముగలవి,
చాలాకాలము
మన్నికైనవి.
అల్యూమినియం స్టూడెంట్
బాక్సులు
PURE ALUMINIUM
CROWN
మాయొక్క చాలాకాల అనుభవము, బుద్ధి కుశలత మరియు కార్యదక్షత వీటి గొప్పతనము నంతటినీ మా ఖాతాదారుల కొరకై సమర్పించుచున్నాము.
జీవన్‌లాల్ (1929) లిమిటెడ్
క్రౌన్ & సన్ బ్రాండ్ అల్యూమినియమ్ మరియు స్టెయిన్‌లెస్ స్టీలు పాత్రలను తయారుచేయువారు.
127, టంకశాల వీధి, పోస్టు బాక్సు నం. 1389
మదరాసు-600001.
కలకత్తా-బాంబే-హైదరాబాద్-
ఢిల్లీ-మదురై-కొచ్చిన్.
Criterion JL. 1522TE A